MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments

Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శనివారం 24-05-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# విచ్చలవిడిగా కల్తీ

## ఓ ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌లో నిల్వ ఉంచిన ఆహార పదార్థాలు



- నిబంధనలు పాటించని వ్యాపారులు
- ఆహార నాణ్యతా ప్రమాణాలకు తిలోదకాలు
- జిల్లాను వెంటాడుతున్న కల్తీకాటు
- పట్టణ రెస్టారెంట్లు, బేకరీల్లో డొల్లతనం
- ప్రజల ఆరోగ్యంతో చెలగాటాలు
- నామమాత్రంగా తనిఖీలు

9లో

## వట్టిపల్లి ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అవకతవకలు..



**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్)::** మండలంలోని వట్టిపల్లి గ్రామ పంచాయతీ నందు, ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో అవకతవకలు జరిగాయని, రాజకీయ నాయకుల సమ్మతిదారుల పేర్లే, జాబితాలో వచ్చాయని, ఇంటి మంజూరు కోసం యాభై వేల రూపాయలను వట్టిపల్లి పంచాయతీ సెక్రటరీ తీసుకున్నాడని, గ్రామానికి చెందిన సిరికొండ సాయి ఆరోపించారు.. ఈ నేపథ్యంలో అర్హులైన వారి పేర్లు లిస్ట్ లో రాకపోవడం, అనర్హుల పేర్లు, కాంగ్రెస్ నాయకుల పేర్లు రావటంపై, వట్టిపల్లికి ఓ సమస్య పరిశీలనపై గ్రామానికి వచ్చిన డిఎల్పివో కి ఆయన పిర్యాదు చేశారు.. వెంటనే గ్రామంలోని మంజూరైనా ఇందిరమ్మ ఇండ్ల జాబితాను, మరలా క్షేత్ర స్థాయి పరిశీలన చేసి, న్యాయమైన వారికే ఇండ్లను మంజూరు చెయ్యాలని సాయి కోరారు..రాజకీయాలకు తలొగ్గుతున్న పంచాయతీ సెక్రటరీపై చర్యలు తీసుకోవాలని, ఆయన ఒంటెద్దు పోకడపై విచారణ చెయ్యాలని సిరికొండ సాయి అంటున్నారు.. అధికారుల నిర్లక్ష్యం కారణంగానే గ్రామంలో ఈ దుస్థితి దాపురించిందన్నారు.. అర్హులకు ఇండ్లు మంజూరు కాకపోతే పెద్దఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.. ఈ పిర్యాదు స్వీకరణలో ఎంపివో రవి కుమార్ ఉన్నారు...

## మహాత్మ బసవేశ్వరుడు గొప్ప సంఘసంస్కర్త

- బసవేశ్వరుడు చూపిన మార్గంలో తెలంగాణ ప్రభుత్వం అడుగులు
- బసవేశ్వరుడు సమాజంలో అణచివేతకు గురైన
- వారికి న్యాయం జరగాలని అందుకు వేదికగా అనుభవ మంటపాలు స్థాపించారు
- మెదక్ పేరు తలచుకుంటే ఇందిరాగాంధీ గారు గుర్తుకు వస్తారు.
- తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి

9లో



## ఆర్థిక సాయం అందించిన వర్కింగ్ జర్నలిస్టు కమిటీ సభ్యులు

**క్రైమ్ మిర్రర్,మంగపేట :** మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన న్యూస్ లైన్ తెలంగాణం పత్రిక మండల రిపోర్టర్ బోడ ప్రవీణ్ తండ్రి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా శుక్రవారం దశదిన కర్మలకు మండల వర్కింగ్ జర్నలిస్టు కమిటీ సభ్యులు హాజరై మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ప్రవీణ్ కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించి వారి కుటుంబానికి 25కేజీల బియ్యం,రూ, 4000 నగదును ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు కటుకూరి సాంబశివరావు, ఉపాధ్యక్షుడు స్నేహ కుమార్,ప్రధాన కార్యదర్శి పోలసాని శ్రీనివాస్ రెడ్డి,జానపట్ల జయరాజు, అజరుద్దీన్,సురేందర్, మైపా శంకర్, ఉగ్గుమల్ల గణేష్, గడ్డం ప్రశాంత్, సంతోష్ పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని జన ప్రసాద్ గారిని కలిసిన ఉమ్మడి రాష్ట్రాల ఐఎన్టీయూసీ కార్యదర్శి పూసాల తిరుపతి.



**పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ న్యూస్ :** సింగరేణి ఎన్టీపీసీ ఆర్ ఎఫ్ సి ఎల్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మిక సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర మినిమం వేజ్ బోర్డ్ అడ్వైజర్ చైర్మన్ జనక్ ప్రసాద్ ను రాష్ట్ర ఐ ఎన్ టి యు సి కార్యదర్శి పూసల తిరుపతి కోరారు. శుక్రవారం ఎన్టీపీసీ కాంట్రాక్ట్ కార్మికులకు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో యాజమాన్యం విఫలమైందని కార్మిక సమస్యల పరిష్కారం కోసం తమవంతుగా విచ్చేయాలని ఆయన కోరారు.

## మహిళలతో కలిసి పర్యావరణ పరిరక్షణలో కమిషనర్ ప్రదీప్ కుమార్ ముందంజ

**గండి పేట్ : క్రైమ్ మిర్రర్** అమృత్ మిత్ర ప్రభుత్వ కార్యక్రమాలలో భాగంగా, విమెన్ ఫర్ ట్రీస్ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ ప్రదీప్ కుమార్ మహిళా సంఘాల ప్రతినిధులతో సమావేశమై, మొక్కలు నాటి వాటిని సంరక్షించే విధానాన్ని వివరించారు.మహిళల ద్వారా పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన అవగాహన పెంచడం, పచ్చదనాన్ని పెంపొందించడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇబ్రహీంబాగ్ చెరువు ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మేనేజర్ శ్రీధర్ , టీఎంసీ లక్ష్మి , డి వై శివ సాయి ,ఆర్పీలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ పథకంలో భాగంగా మణికొండలో కొత్త ఇంటికి శ్రీకారం

**గండి పేట్ : క్రైమ్ మిర్రర్ :** మణికొండ పురపాలక సంఘ పరిధిలోని బాపు హిల్స్ కాలనీలో శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమమైన ఇందిరమ్మ గృహాల పథకం కింద లబ్ధిదారైన ఎర్రోళ్ల రాధిక కేటాయించిన ప్లాట్‌లో ఇంటి నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ కమిటీ సభ్యుల సమక్షంలో భూమిపూజ చేసి, సంప్రదాయంగా ముగ్గు వేశారు. ఈ సందర్భంగా కమిషనర్ ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ... ఇందిరమ్మ గృహాల పథకం ద్వారా మణికొండ పురపాలక సంఘ పరిధిలో ఉన్న అర్హులైన ప్రతి ఒక్కరికి భద్రతతో కూడిన నివాసం కల్పించడమే మా లక్ష్యం. ప్రతి ఇంటి నిర్మాణం నాణ్యతతో పాటు వేగంగా పూర్తి చేయడానికి శాఖల సమన్వయంతో ముందుకు వెళ్తున్నాం అన్నారు. ఇల్లు కేవలం భవనం మాత్రమే కాదని, అది ఒక కుటుంబానికి ఆశ్రయంగా, భవిష్యత్తు పునాది లాంటిదని ఆయన పేర్కొన్నారు.




అలాగే, లబ్ధిదారులు తమ హక్కులను వినియోగించుకోవడంలో భాగస్వాములుగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో వెరిఫికేషన్ అధికారి శివ సాయి, మేనేజర్ శ్రీధర్, గృహ నిర్మాణ ఏ ఏఈ ఇబ్రహీం, వార్డ్ అధికారులు రాజేష్, బిల్ కలెక్టర్లు వర్మ మరియు లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ నల్ల పోచమ్మ దేవాలయ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవా






**గండిపేట్ : క్రైమ్ మిర్రర్:** శ్రీ నల్ల పోచమ్మ దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ అంగరంగ వైభవంగా ముగిశాయి. హైదర్‌గూడ అత్తాపూర్ డివిజన్ డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు నిర్వహించిన ఈ మహోత్సవాలు శుక్రవారం ఘనంగా ముగిశాయి. ఉత్సవాల సందర్భంగా ఉదయం 5:54 గంటలకు మండప పూజలు, హెూమాలు, రత్న న్యాసం, యంత్ర ప్రతిష్ఠ, విగ్రహ ప్రతిష్ఠ వంటి విశిష్ట క్రతువులు నిర్వహించబడినట్లు నిర్వాహకులు తెలిపారు. ఉదయం 9 గంటలకు కళాన్యాసం, నేత్రమేళనం, అనంతరం బలిప్రధానం, పూర్ణాహుతి, కుంభాభిషేకం, బ్రాహ్మణ ఆశీర్వచనంతో పవిత్రతను పొందిన ఈ కార్యక్రమాలు మధ్యాహ్నం మహా అన్నదానంతో ముగిశాయి. సాయంత్రం మహిళలు తీసుకువచ్చిన బోనాలతో అమ్మవారికి నైవేద్య సమర్పణ చేశారు. పోతరాజుల విన్యాసాలు, బ్యాండ్ వాయిద్యాలు, యువత కేరింతలు, భక్తుల ఉత్సాహం ఈ వేడుకలకు మరింత ఆకర్షణగా నిలిచాయి. దేవాలయ కమిటీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేయడంతో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగలేదని నిర్వాహకులు తెలిపారు.

## గురుకుల కళాశాలల మూసివేత నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

**పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్.న్యూస్ :** పెద్దపల్లి, మే 23: రాష్ట్రంలో 12 సాంఘిక సంక్షేమ గురుకులాల జూనియర్ కళాశాలల మూసివేత నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ పెద్దపెల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆజాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నిర్ణయం వల్ల 11 జిల్లాల్లో దాదాపు వందలాది మంది విద్యార్థులు విద్యకు దూరమవుతారని తెలిపారు. ఇంటర్ ఫలితాలు, నీట్, ఎంసెట్ ఫలితాల్లో గురుకులాల విద్యార్థులు కార్పొరేట్ కళాశాలకు ధీటుగా పోటీపడి మంచి ర్యాంకులు, మార్కులు సాధిస్తారని గుర్తు చేశారు. విద్యార్థులు లేరనే సాకుతో గురుకులాల కళాశాలలను మూసివేయడం సమంజసం కాదని తెలిపారు. గురుకులాల



కళాశాలలకు అభివృద్ధికై మరిన్ని నిధులు కేటాయించి, మరింత బలోపేతం చేయాలని కోరారు. వసతులు కల్పించి నాణ్యమైన ఆహారాన్ని అందిస్తే విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని పేర్కొన్నారు. పేద విద్యార్థులు తల్లిదండ్రులకు ఆశగా ఉండే గురుకులాల కాలేజీలను మూసివేయడం తగదని హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కారు విద్యారంగాన్ని ప్రోత్సహించకుండా నిర్వీర్యం చేసే కుట్ర చేస్తుందని విమర్శించారు.

# కాషాయపు కండువా ముసుగులో నరమేధం సృష్టిస్తున్న నరేంద్ర మోడీ అమిత్ షా వీళ్ళ ఆధ్వర్యంలో కగార్ ఆపరేషన్ ఎవరికోసం?

**స%శీ%స్థాన్ నారాయణపూర్, మే 23(క్రైమ్ మిర్రర్):** పహేల్గామ్ దాడిలో 20 మంది పైగా మృతి చెందిన అమాయకులను కాల్చి చంపిన టెర్రరిస్టులని పట్టుకోలేని భారతీయ జనతా పార్టీ కేంద్ర ప్రభుత్వం ఖగార్ ఆపరేషన్ పేరిట ఈ దేశ స్థానికులైన ఆదివాసీలపై నరమేధం సృష్టిస్తుంది.ఈ దేశంలో పుట్టి ఈ దేశ ప్రజల కోసం ఎస్సీ ఎస్టీ, బీసీ మైనారిటీ ప్రజలందరికీ ఈ దేశంలోని ప్రకృతి వనరులు అందరికీ సమానంగా దక్కాలనీ ఈ దేశంలోని జల్ జంగల్ జమీన్ లపై అందరికి సమానమైన వాట దక్కాలనీ ఈ దేశవాసులుగా ఈ భూమి పుత్రులుగా గత కొన్ని దశాబ్దాల నుండి పీడిత ప్రజల తరపున పోరాటం చేస్తున్నారు. ఈదేశ ప్రజలకు ఉన్నత చదువులు చదవాలనీ వాళ్ళు గన్ను పడితే తప్ప పెన్ను మన జేబులోకి రాని పరిస్థితి నెలకొని ఉంది దాని ఈ దేశ పీడిత ప్రజలు అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది. మన దేశ పీడిత ప్రజల తరుపున పోరాడే వాళ్ళని చంపి నరమేధం సృష్టించి మేము ఏదో గొప్ప సాధించామని గొప్పలు చెప్పుకుంటున్నది భారతీయ జనతా పార్టీ కేంద్ర ప్రభుత్వం. ఏదో సాధించామని చెప్పుకొనే కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం పాహల్గామా దాడిలో పాల్గొన్న ఉగ్రవాదులను ఇంతవరకు పట్టుకోవడం సాద్యం కాలేదు గానీ ఈ దేశ వాసులైన,ఈ భూమి పుత్రులైన మావోయిస్టులను చంపుకుంటూ ఏదో సాధించినట్టు,శత్రువు దేశాలపై విజయం సాధించిందినట్టు కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం విర్ర వీగుతుంది.మావోయిస్టులు ఒకపక్క శాంతి చర్చలకు మేము సిద్ధంగా ఉన్నాము అంటుంటే మేధావి వర్గాలు సానుకూలంగా స్పందిస్తుంటే కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ అవినీతి ప్రభుత్వం అవేవీ పట్టించుకోకుండా దండకారణ్యంలోని ఖనిజ సంపదను దోచి బడ చోర్ల చేతిలో అప్పజెప్పే ఆలోచన ఈ దేశంలోని కేంద్ర ప్రభుత్వం చేస్తుంది.అంబానీ ఆధానీలకు వత్తాసు పలికే కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వానికి దండకారణ్యంలో అనాదిగా నివసిస్తున్న ప్రజల పరిస్థితుల గురించి, ఆదివాసీలకు రాజ్యాంగం కల్పించిన హక్కుల గురించి కేంద్ర ప్రభుత్వానికి ఏమి తెలుస్తుంది.నార్త్ రాష్ట్రాలలో లో పుట్టి సౌత్ రాష్ట్రాల గురించి తెలుసుకోవాలంటే కొన్ని జన్మలు కావాలి వాళ్ళకి. మనం పడ్డ బాధలు నార్త్ లో ఎవడు పడడు ఎందుకంటే వానికి బాధ అంటే తెలవదు వాళ్ళు చదువుకోనీ మూరు?లు.రాజ్యాన్ని అడ్డుపెట్టుకొని ఎంతమందిని చంపుతరు.ఇలా ఈ రోజు మీ టైం నడుస్తుంది చంపుతారు కానీ రేపు వేరే వాళ్ళ టైం వస్తుంది వాళ్ళు మిమ్మల్ని అదే పని చేస్తే దాని మనం ప్రజాస్వామ్యం అందామా.ప్రజాస్వామ్యం దేశ పౌరులను చంపడమేనా , ప్రజాస్వామ్యం దేశంలోని ప్రతి ఒక్క మనిషి ప్రాణాలకు విలువ ఉంటుందని చెప్పడమా.చంపబడుతున్న నక్సలైట్లు ఈ భూమి పుత్రులు కాదా,ఈ దేశ పౌరులు కాదా మన ఊర్లో పుట్టలేదా మన ఊర్లో తిరగలేదా ఎంతమందినీ ఇలా చంపుతరు.ప్రతి ఒక ఇంట్లో ఒకడు తిరగబడతారు ఎందుకంటే కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ చేసే పాలన అసభ్యకరంగా ఉంది. ఉన్నత వర్గాలకే అన్ని దక్కుతున్నాయి లేని వారిని ఆదుకునే నాధుడే లేడు. ల ప్రజా జీవితంలో ప్రజాస్వామ్యంలో ఏదో రూపంలో సమస్యలు ఉన్నంతకాలం పోరాటాలు చేసే ప్రజలు పుట్టుకొస్తూనే ఉంటారు. ఇకనైనా ఈ నరమేధాన్ని ఆపి దేశంలోని శాంతిని కోరే మేధావుల మాట విని మావోయిస్టులతో చర్చలు జరపాలని దేశంలో ఉన్న భారతీయ జనతా పార్టీ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.దండకారణ్యంలో నిర్వహిస్తున్న ఖగార్ ఆపరేషన్ ను విరమించుకోవాలని ప్రతి సామాన్యుని గుండెల్లో పలుకుతున్న ఆవేదన. ఖగార్ ఆపరేషన్ ని వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ టిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం మునుగోడు నియోజకవర్గ నాయకులు రాచకొండ గిరి 9290612552



# వాసవి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నగదు బహుమతి

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** ఇటీవలే విడుదలైన పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు వాసవి సేవా ట్రస్ట్ కల్వకుర్తి ఆద్వర్యంలో కల్వకుర్తి పట్టణంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థులకు రూ. 5 వేలు, ద్వితీయ ర్యాంకు సాధించిన విద్యార్థులకు రూ.3 వేలు నగదు ను వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయం చైర్మన్ పౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షుడు గంధం కిరణ్ ప్రసాద్, పట్టణ అధ్యక్షుడు వాస శేఖర్ ట్రస్ట్ అధ్యక్షుడు దాచేపల్లి మనోహర్, ప్రధాన కార్యదర్శి దొంతు శ్రీనివాసులు అందజేశారు. ఇంటర్ లో ప్రథమ బహుమతి బిల్లకంటి వర్షిత్, ద్వితీయ బహుమతి గంధం భరద్వాజ్, పదవ తరగతి లో ఆకుతోట ప్రశాంత్, చంధన నగదు ప్రోత్సాకాన్ని అందుకున్నారు. ఈసందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన దేవాలయం చైర్మన్ రమేష్ బాబు మాట్లాడుతూ వాసవి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యలో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహక అందించడం అభినందనీయమని అదేవిధంగా ప్రథమ ద్వితీయ తోపాటు తృతీయ ప్రోత్సాహకం అందించాలని,



ఇంటర్మీడియట్, పదవ తరగతితో పాటు డిగ్రీ విద్యార్థులకు నగదు ప్రోత్సాహక అందించాలని, సేవా ట్రస్ట్ సేవాకార్యక్రమాలు నిర్వహించడానికి నిధులు పెంచుకునేందకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షుడు గంధం కిరణ్ ప్రసాద్, పట్టణ అధ్యక్షుడు వాస శేఖర్, సేవా ట్రస్ట్ అధ్యక్షుడు దాచేపల్లి మనోహర్, ప్రధాన కార్యదర్శి దొంతు శ్రీనివాసులు, కోశాధికారి గుబ్బ ప్రభాకర్, మహాసభ మండలం సంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శి కొండూరు కృష్ణయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి సంబు ముత్యాలు,సేవా ట్రస్ట్ సభ్యులు, ఆర్యవైశ్య మహాసభ సంఘం సభ్యులు ప్రతిభ కనబరిచి ప్రోత్సాహం అందుకున్న విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన :అంతటి పారిజాత నరసింహ

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి చెందిన వడ్డేపల్లి యాదమ్మ దశదిన కార్యక్రమంలో పాల్గొని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి పారిజాత-నరసింహ గౌడ్ పాల్గొని, ఎమ్మెల్యే వేముల వీరేశం సూచన మేరకు 5000 ఆర్థిక సాయం చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు చీమల వీరేశం మాజీ వార్డు సభ్యులు కాటం సత్తయ్య అంతటి రాజు కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు అంతటి శ్రీను (డీలర్) దేశబోయిన మల్లేష్ గోలి శంకరయ్య ముడుపు యాదిరెడ్డి గోలి శంకరయ్య పబ్బుగిరి ప్రసాద్ గోలి బిక్షమయ్య వట్టిపెల్లి మల్లేష్ గోలి నరసింహ అంశాల శ్రవణ్ కుమార్ నరేష్ రజక ఉమ్మెత్తల శివ తదితరులు పాల్గొన్నారు

# బాధిత రైతులకు ప్రభుత్వం సహాయం చేయాలి

**- టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గోల్కొండ కిరణ్**



**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి:** విద్యుత్ ఘాతంతో మృతి చెందిన మూగజీవాల రైతులకు ప్రభుత్వం వెంటనే సహాయం చేయాలి అని టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గోల్కొండ కిరణ్ అన్నారు, బొమ్మపూర్ గ్రామ శివారులో విద్యుత్ ఘాతానికి గురై 8 దుక్కిటేద్దులు మృత్యువాత పడ్డాయి.. బ్రాహ్మణపల్లి బొమ్మపూర్ రైతులకు సంబంధించినవిగా గుర్తించారు. ఎన్నో ఏళ్ల నుండి వీటిపైనే ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారు.. రాబోయే కాలం వ్యవసాయ సీజన్ కావున ఆయా బాధిత రైతుల ఆవేదనని అర్థం చేసుకొని సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు రైతులకు పరిహారం చెల్లించాలని , స్థానిక మంత్రిగారు ఈ విషయంపై సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చి రైతులకు ప్రభుత్వం తరఫున సహాయం చేయాలని కిరణ్ తెలిపారు.

## మే 31 న టీజేఎఫ్ఆధ్వర్యంలో జరిగే రజతోత్సవాలు జయప్రదం చెయండి: టీ యూ డబ్ల్యూజే కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్

**క్రైమ్ మిర్రర్ మల్కాజ్ గిరి:** మే 31న టి జె ఎఫ్ నిర్వహించే రజతోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని టి యు డబ్ల్యు జే రాష్ట్ర కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్ పిలుపునిచ్చారు.శుక్రవారం నేరెడ్ మెట్ చౌరస్తా లోని తేజ ఇన్ఫ్రా డెవలప్మెంట్ కార్యాలయంలో టీజేఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించే రజితోత్సవ వేడుకల గోడపత్రిక ను జిల్లా బాద్యులు అమర్, మల్కాజిగిరి సర్కిల్ గౌరవ అధ్యక్షులు బద్దుల మురళీకృష్ణ యాదవ్, అధ్యక్షుడు జార్జ్ విల్సన్ ప్రధాన కార్యదర్శి గిరి గౌడ్ లతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం నిర్వహించిన చారిత్రాత్మక పాత్రను తెలియజేయడం కోసం మే 31 న టీజే ఎఫ్ రజతోత్సవాలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.2001 మే 31న ప్రారంభమైన తెలంగాణ జర్నలిస్టుల ఫోరమ్ తెలంగాణ రాష్ట్రం సాధించేంత వరకు, 2014 దాకా ఎన్నో సందర్భాల్లో క్రియాశీలక పాత్ర పోషించిందని ముత్తయ్య గౌడ్ తెలిపారు. వివిధ ప్రజా సంఘాలను, రాజకీయ పార్టీలను, విద్యార్థులను ఒకే వేదిక మీదకు తీసుకు వచ్చి తెలంగాణ ఉద్యమంలో టీజే ఎఫ్ కీలకపాత్ర పోషించింది ఆన్నారు. మాక్ అసెంబ్లీ, ఛలో ఢిల్లీ, సాగర హారం, అసెంబ్లీ ముట్టడి వంటి కార్యక్రమాలను చేసిన ఘనత జర్నలిస్ట్ ఫోరందని అన్నారు. ఉద్యమం చల్లబడ్డప్పుడల్లా టీజే ఎఫ్ కీలకపాత్ర పోషించి ఉద్యమాన్ని ముందుకు నడిపింది అల్లం నారాయణ అని గుర్తు చేశారు. ఇలాంటి ఎన్నో విషయాలను సమాజానికి మరోసారి తెలియజెప్పడానికి హైదరాబాద్ నెక్ల్ స్ రోడ్డు లోని జలవిహార్ లో ఈ నెల 31న టీజే ఎఫ్ రజతోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ జర్నలిస్టుల ఫోరమ్ చేసిన ఉద్యమం మిగతా ఉద్యమాలకు ఒక దిక్సూచి లాంటిదని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి టియుడబ్ల్యూజే నాయకులు అక్కల రాజేందర్ గౌడ్, దూశెట్టి పాండు గౌడ్, వెంకట రమణ నాయుడు మనోజ్ గౌడ్, రాజన్ తదితరులు పాల్గొన్నారు.



# మోడీ పాలనలో పెట్టుబడిదారులకు రాయితీలు, పేదలకు భారాలు







## భాషా సంస్కృతులను ప్రతిబింబించేలా బోధనలు కొనసాగాలి

**-రాష్ట్రస్థాయి రిసోర్స్ పర్సన్ అనురాధ**

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** తరగతి గది బోధన భాష, సంస్కృతిని ప్రతిబింబించే విధంగా ఉండాలి అంటే విద్యార్థుల సాంస్కృతిక, భాషా నేపథ్యాలను గౌరవించి బోధనను వారికి అర్థమయ్యే ఆసక్తికరమైన రీతిలో భాషా పండితులు బోధన తరగతులను అందించాలని భాషా పండితుల రాష్ట్ర స్థాయి రిస్వర్స్ పర్సన్ అనురాధ అన్నారు. శుక్రవారం నాగర్ కర్నూల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న తెలుగు, హిందీ భాషా పండితుల శిక్షణా తరగతులను ఆమె సందర్శించి, శిక్షణకు హాజరైన భాషా పండితులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ.. మాతృభాషా పై విద్యార్థులు పట్టు సాధించేలా బోధనా పద్ధతులను ప్రతి ఉపాధ్యాయుడు విధిగా నిర్వర్తించాలన్నారు. భాషా పండితులు తమ బోధనా పద్ధతులను ఆకర్షణీయ వాతావరణం కల్పించుకోవాలన్నారు. తరుగతి గది బోధనలో భాషా సంస్కృతులను ప్రతిబింబించడం ద్వారా, విద్యార్థులకు తమ సాంస్కృతిక, భాషా నైపుణ్యాలను మెరుగుపరచుకోవడానికి, విభిన్న సంస్కృతులను అర్థం చేసుకోవడానికి అవకాశం లభిస్తుందని ఆమె చెప్పారు. అంతేకాకుండా, ఇది తరగతి గదిలో ఒక స్నేహపూర్వకమైన, సంక్షేమ వాతావరణాన్ని సృష్టించడంలో సహాయపడు తుందని, సూచించారు. మాతృ భాషాలో విద్యార్థుల అభిరుచులకు అనుగుణంగా నూతన బోధన పద్ధతులను అనుసరించాల్సిన ఆవశ్యకతపై ప్రతి భాషా పండితుడు దృష్టిసారించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ శిక్షణ తరగతుల్లో తెలుగు, హిందీ భాషా పండితుల ఆర్పీలు కమలేకర్ నాగేశ్వరరావు సలీం యాకూబ్ అలీ షఫీ, జ్ఞానేశ్వర్ బాలయ్య శ్రీనివాసులు గౌడ్ వెంకటే స్వామి గౌడ్, భాషా పండితుల అధ్యక్షులు విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ హెచ్-82 జెండా ఆవిష్కరణ




**మహేశ్వరం, మే 23 (క్రైమ్ మిర్రర్ ):** తెలంగాణ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ హెచ్-82 నూతన జెండా ఆవిష్కరణ కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు షౌకత్ పాషా, సాయిలు ముఖ్య అతిథులుగా హాజరై, సరోర్‌నగర్ సర్కిల్ పరిధిలోని చంపాపేట్, సరూర్‌నగర్, ఇబ్రహీంపట్నం డివిజన్లలో నూతన జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జెండా ఆవిష్కరణ ఒక గుర్తింపు కంటే ఎక్కువ. ఇది ఉద్యోగుల ఐక్యత, హక్కుల కోసం పోరాటానికి సంకేతం. కార్మికులు ఐక్యతతో ఉండి, తమ హక్కులను సాధించుకోవాలి. మా యూనియన్ ఉద్యోగుల పక్షంలో ఎల్లప్పుడూ నిలబడి, వారి సమస్యలపై రాజీ లేని పోరాటం చేస్తుంది, అని చెప్పారు. కార్యక్రమంలో ఉపేందర్, శ్రీకాంత్ రెడ్డి, కంపెనీ నాయకులు బాల్ రెడ్డి, కావలి వెంకటేష్, పెద్దయ్య, సర్కిల్ నాయకులు శివారెడ్డి, రాజు, ఫయాజ్, డివిజన్ నాయకులు శ్రవణ్ కుమార్, సుధన్ రెడ్డి, ఉదయ్, కిరణ్, హరీష్ రెడ్డి, మహేందర్ రావు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. సర్కిల్ కార్యవర్గ సభ్యులు కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

### ఉపాధి హామీ చట్ట రక్షణ కోసం ఈ నెల 30న కలెక్టరేట్ ముందు ధర్నాను జయప్రదం చేయండి

### తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ

**ఆలేరు, మే 23(క్రైమ్ మిర్రర్):** కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వము అధికారం చేపట్టిన నాటి నుండి పెట్టుబడిదారులకు, కార్పొరేట్ శక్తులకు రాయితీలు కలిపిస్తూ పేదలకు మాత్రం బారాలు మోపుతున్నారని గ్రామీణ పేదలకు బువ్వ పెడుతున్న ఉపాధి హామీ చట్టాన్ని కూడా ఎత్తివేయాలని కుట్రలు చేస్తున్నారని ఈ కుట్రలకు వ్యతిరేకంగా ఉపాధి హామీ చట్ట రక్షణ కోసం ఈ నెల 30న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న ధర్నాలో ఉపాధి కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా పిలుపునిచ్చారు. శుక్రవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆలేరు మండల కమిటీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని గొల్లనకొండ గ్రామంలోని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పని ప్రదేశానికి వెళ్లి కార్మిక సమస్యలను తెలుసుకొని అనంతరం వారి ఉద్దేశించి నర్సింహ మాట్లాడుతూ మోడీ 11 సంవత్సరాల పాలనలో ప్రజలపైన భారాలు మోపడం తప్ప వారికి చేసింది ఏమీ లేదని విమర్శించారు. దేశవ్యాప్త పోరాట ఫలితం 2005లో వచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి అనేక రకాలైన కొర్రీలు పెడుతూ కొత్త కొత్త జీవోలు తీసుకొచ్చి చట్టాన్ని ఎత్తివేయాలనే కుట్ర చేస్తున్నారని విమర్శించారు. కూలీలకు రోజు కూలీ 600 ఇవ్వమంటే 307 రూపాయలు నిర్ణయించ 150 వందల నుంచి 200 రూపాయలు ఇవ్వడం ఏమిటి అని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి 6 కోట్ల పని దినాలు అవసరం ఉంటే 3 కోట్ల పని దినాలను కల్పించడమేమిటి అని కేంద్రంలోని మోడీ ప్రభుత్వాన్ని నర్సింహ ప్రశ్నించారు. చట్టంలో కార్మికులు తాగడానికి నీళ్లు, నీడ కోసం టెంటు, మెడికల్ కిట్టు లాంటి మౌలిక సౌకర్యాలు ఉంటే వాటిని అమలు చేయడం లేదని ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న వేతనాలు విడుదల చేసి కొత్త జాబ్ కార్డులు ఇచ్చి నూతన పనిముట్లు కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్లకు పెండింగ్ వేతనాలు ఇచ్చి పర్మినెంట్ చేసి జీతాలు పెంచాలని, ప్రమాదంలో గాయపడిన కార్మికులకు ఉచిత వైద్యం అందించాలని, చనిపోతే 10 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని, సంవత్సరానికి 200 వందల రోజుల పని దినాలు కల్పించి రోజు కూలీ 600 ఇవ్వాలని కోరారు. వీటి సాధన కోసం 30వ తేదీన నిర్వహిస్తున్న ధర్నాలో ఉపాధి హామీ కార్మికులు వందలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌల్, మండల అధ్యక్షులు బొమ్మకంటి లక్ష్మీనారాయణ, సంఘం నాయకులు మధ్య పురం ఉప్పలయ్య ఫీల్డ్ అసిస్టెంట్ గంధమల్ల రామచంద్రం, ఉపాధి హామీ కార్మికులు సందపెల్లి అండాలు, ఆనందం, గుర్రం లావణ్య, గంధమల్ల మహేశ్వరి, మౌనిక, బాకీ మమత, బోడ యాదగిరి, బలంతుల చంద్రయ్య, కల్లూరి సుజాత, కాస ఎల్లమ్మ, గంధమల్ల ఆదాం, కవిత, బొవనగిరి కుమార్, కళ్యాణి, బోడ అంజయ్య, లక్ష్మి, బాకీ ప్రేమలత, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# నాడు రజకులను ఎస్సీలో చేర్చాలని అసెంబ్లీలో మాట్లాడిన నేటి సీఎం నెరవేర్చాలి ?గోపి రజక



**కోడంగల్,మే 23(క్రైమ్ మిర్రర్):** కోడంగల్ నియోజకవర్గ కేంద్రంలో రజకుల సంక్షేమం కోసం 2 ఎకరాల భూమి కేటాయించి అధునాతన ధోభీఘాట్ , మినీ పంక్షన్ హాల్, సంత్ గాడ్గే బాబా ఆత్మగౌరవ భవనం ఏర్పాటు చేయాలని జిల్లా అధ్యక్షులు సి హెచ్, రవీందర్ ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ని కోరారు. వికారాబాద్ జిల్లా కోడంగల్ మండల కేంద్రములో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా అధ్యక్షులు సి హెచ్. రవీందర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సి.అశోక్ అధ్యక్షతన శుక్రవారం ఏర్పాటు చేసిన జిల్లా నాయకుల సమావేశానికి కులగురువు పరమపూజ్య శ్రీ డాక్టర్ శ్రీనివాస స్వామిజీ,రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక హాజరై మాట్లాడుతూ గతంలో రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని 2016 డిసెంబర్ 26న అసెంబ్లీలో నేటి ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలను సాకారం చేయాలని ఆదిశగా అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని కోరారు. దేశంలో 18 రాష్ట్రాలలో ఎస్సీ లుగా కొనసాగుతూ ఆర్థిక రాజకీయ సామాజికంగా అభివృద్ధి పథంలో ఉన్నారని కానీ మిగతా 11 రాష్ట్రాల్లోని రజకులు ఓబీసీ లుగా ఉండుటచే అన్ని రంగాల్లో వెనుకబడినారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలోనే మొదటిసారిగా బీసీల కుల గణన చేసి దేశానికే ఆదర్శంగా నిలిచిన ధీశాలి ఏనుముల రేవంత్ రెడ్డి రజకులను ఎస్సీ జాబితాలో చేర్చి మిగతా రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఆదర్శం కావాలని అదేవిధంగా మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ కలలను సాకారం చేయాలని కోరారు. జిల్లా అధ్యక్షులు సి హెచ్. రవీందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి కోడంగల్ నియోజకవర్గంలోని రజకులు సంక్షేమ పథకాలకు ఆమడదూరంలో ఉన్నారని కనీసం ఇప్పటికయినా సీఎం నియోజకవర్గం కావడంతో గంపెడాశతో రజకుల కళ్లలో ఒత్తులు వేసుకుని సంక్షేమ పథకాల కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. ఎలాంటి షరతులు లేకుండా ప్రతి వృత్తిదారునికి 2 లక్షల బ్యాంకు రుణాలు ఇవ్వాలని, ఇండ్లు లేని నిరుపేదలకు గూడు కట్టించాలని, నిజమైన లబ్ధిదారులకు పింఛన్ కల్పించాలని , నిరుద్యోగ రజక యువతకు హాస్పిటల్లో హాస్టల్లో ప్రభుత్వ రంగ సంస్థల్లో ధోభీ పోస్టులు కేటాయించాలి ,వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో రజకులకు ప్రాధాన్యత కల్పించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా యూత్ అధ్యక్షులు సి.అనిల్, జిల్లా ఉపాధ్యక్షులు సి.బాలప్ప,జిల్లా సంయుక్త కార్యదర్శి సి.వెంకటప్ప, సీనియర్ నాయకులు సుందరప్ప,బిచ్చాల్ మొగులయ్య,శ్యామప్ప, నవీన్,బీమప్ప, వెంకట్,ఆజిపూర్ పకిరప్ప, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన విద్యను అందించడమే లక్ష్యంగా పనిచేయాలి

**-డిఇఓ రమేష్ కుమార్**

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి :** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదును పెంచే దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలని, దీనికోసం నాణ్యమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి విద్యను అందించడమే ప్రధాన లక్ష్యం అని జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న ఫిజికల్ సైన్స్, బయోలాజికల్ సైన్స్ సబ్జెక్టుల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు జరుగుతున్న వృత్యంతర శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. అనంతరం డిఇఓ మాట్లాడుతూ ఉపాధ్యాయులు తాము అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలన్నా, ప్రభుత్వ పాఠశాలలను నిలబెట్టి విద్యను అందరికీ అందే విధంగా కృషి చేయాలన్న నూతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన నాణ్యమైన విద్యను అందించడమే మార్గమని దీనికి వేరే ప్రత్యామ్నాయం లేదని డిఇఓ రమేష్ కుమార్ స్పష్టం చేశారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి సాంకేతిక పరిజ్ఞానాన్ని తరగతి గదిలో వినియోగించడం, మౌలిక సైన్స్, గణిత అభివృద్ధి కార్యక్రమాన్ని కృత్రిమ మేధ ఆధారంగా అభివృద్ధి పరచటం, పాఠశాల విద్యలో నూతనంగా ప్రవేశపెట్టబడుతున్న కృత్రిమ మేధ పాఠ్యాంశాలను పిల్లలకు అందించడం అనే మూడు నూతన విషయాలతో ఈ కార్యక్రమం రూపొందించబడిందని దీనిని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అందరూ అందిపుచ్చుకొని ప్రభుత్వ పాఠశాల విద్యాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఫిజికల్ సైన్స్, బయోలాజికల్ సైన్స్ సబ్జెక్టులలోని అంశాలపై ఉపాధ్యాయులకు ఆర్ పి లు శిక్షణ ఇచ్చారు. శిక్షణ పొందేందుకు ఫిజికల్ సైన్స్‌కు చెందిన ఉపాధ్యాయులు 105 మంది,బయోలాజికల్ సైన్స్‌కు చెందిన 106 మంది ఉపాధ్యాయులు మొత్తం 211 మంది ఉపాధ్యాయులు హాజరైనట్లు కోర్స్ డైరెక్టర్ శోభారాణి తెలిపారు. ఈ శిక్షణ తరగతుల్లో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వివాహ వేడుకలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి

**సంస్థాన్ నారాయణపుర్, మే 23 (క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండల చిల్లాపురం గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మెరుగు గిరి-శరణ్య ల వివాహం పుట్టపాకలోని ఎస్.వి.ఎల్ ఫంక్షన్ హాల్‌లో వారి వివాహ వేడుకకు హాజరై నూతన వధువులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి. ఈ కార్యక్రమంలో లింగంపల్లి రమేష్, మండల యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు తదితరులు పాల్గొన్నారు. స్థానికంగా ఈ వివాహ వేడుక వైభవంగా జరిగిందని హాజరైన అతిథులు పేర్కొన్నారు.



# దేశం గర్వించదగ్గ నేతలను విద్యాసంస్థలు అందించాయి

**ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర అధ్యక్షులు మూడ్ శోభన్ నాయక్**

**చౌటుప్పల్, మే 23(క్రైమ్ మిర్రర్):** దేశం గర్వించదగ్గ నేతలను విద్యాసంస్థలే అందించాయని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) మాజీ రాష్ట్ర అధ్యక్షుడు మూడ్ శోభన్ అన్నారు. శుక్రవారం రోజున చౌటుప్పల్ మున్సిపాలిటీలోని చందన హైస్కూల్లో ఎస్ఎఫ్ఐ జిల్లా శిక్షణ తరగతులు మూడోవ రోజునా మొదటి క్లాస్ భారత జాతీయోద్యమం మూడ్ శోభన్ నాయక్ బోధించారు, రెండో క్లాసును దోపిడీబిదోపిడీ పద్ధతులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి బోధించడం జరిగింది అనంతరం శోభన్ నాయక్ మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్య సమరంలో విద్యార్థులు కీలక పాత్ర పోషించారు. జలియన్‌వాలాబాగ్ దురంతం అనంతరం విద్యాసంస్థలు పోరాట స్ఫూర్తితో రగిలాయి. జాతీయోద్యమం సైతం విద్యార్థులను స్వతంత్ర సంగ్రామంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చింది. క్విట్ ఇండియా ఉద్యమంలో విద్యార్థులు పోషించిన పాత్ర అనిర్వచనీయం. భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్ వంటి ఎందరో పోరాట యోధులను విద్యార్థి లోకం దేశ ప్రజలకు అర్పించింది. స్వాతంత్ర్యానంతరం కూడా విద్యార్థిలోకం ఇటువంటి చైతన్యవంతమైన పాత్రనే పోషించింది. కులవివక్ష, వరకట్నం, మహిళా సమస్యలు, అవినీతి, ఆర్థిక అసమానతలపై గళం విప్పింది. విద్యార్థుల చొరవతో కళాశాలలు, విశ్వవిద్యాలయాలు అర్థవంతమైన చర్చలకు, ప్రజాస్వామ్య ప్రక్రియకు వేదికలుగా మారాయి. జాతి రత్నాలుగా ఖ్యాతి గాంచిన ఎందరో మేధావులను, దేశం గర్వించదగ్గ నేతలను విద్యాసంస్థల్లో విరాజిల్లిన ఈ ప్రజాతంత్ర వాతావరణమే అందించింది. ఇక్కడ సాగిన మేథోమథనం నుండే తొలితరం, మలితరం జాతీయ నాయకుల మస్తిష్కాలు వికసించాయి. అనంతర కాలంలో దేశాభివృద్ధికి తమ వంతు పాత్రను వారు పోషించారు. ప్రజాతంత్ర, సామాజిక ఉద్యమాల్లో విద్యార్థులు గణనీయమైన పాత్ర పోషించారు. 90వ దశకంలో ప్రారంభమైన సరళీకరణ ఆర్థిక విధానాలు, వాటితో పాటే ప్రారంభమైన విద్యారంగ సంస్కరణలు పరిస్థితిని మార్చివేశాయి. మేథోవికాసం కన్నా, బట్టీ పట్టే చదువుకు, ర్యాంకుల సాధనకు విద్యార్థులను పరిమితం చేశాయి. ప్రైవేటు, కార్పొరేట్ విద్య విస్తరణతో తరగతి గదులు ర్యాంకర్లను తయారు చేసే కర్మాగారాలుగా మారాయి. ఖర్చుకు వెనకాడకుండా చదువును కొనిస్తున్నామని తల్లిదండ్రులు మురిసిపోయారుగానీ, తమ పిల్లలను తమ చేతుల మీదగానే కార్పొరేట్ సరుకులుగా మారుస్తున్న విషయాన్ని గుర్తించలేకపోయారు. ఫలితం దేశానికి చోదక శక్తులుగా ఉండాల్సిన యువతరం నీరుగారింది. నవ శక్తులు నిర్వీర్యమయ్యాయి. సొంత లాభం తప్ప మరేమీ అవసరం లేదన్న కార్పొరేట్ సంస్కృతి మెదళ్లలోకి ఇంకిపోవడంతో సమాజంలో జరిగే అన్యాయాలకు, అక్రమాలకు స్పందించడం తగ్గింది. మరోవైపు మత విద్వేష రాజకీయాలతో చిచ్చు రాజేసే సమిధులుగా ఒక సెక్షన్ విద్యార్థులు తయారవడం ఆందోళనకర స్థాయికి చేరింది. హిందూత్వ, కార్పొరేట్ దోపిడి విధానాల విష సమ్మేళనం దేశాన్ని, దానితో పాటు విద్యా వ్యవస్థను అథోగతికి తెచ్చింది. ఆదర్శాలు, ఉద్యమ స్ఫూర్తి అడుగంటాయి. కళాశాలల్లో మాదకద్రవ్యాల విచ్చలవిడి వాడకం భావి పౌరుల్ని మత్తులో ఉంచుతోంది. విద్యారంగ పరిరక్షణతో పాటు, సమాజ పురోగతికి బాటలు వేసే పోరాటాల్లో విద్యార్థులు భాగస్వాములు కావాలి. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షు కార్యదర్శి చింతల శివ లావుడియ రాజు,జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు, ఈర్ల రాహుల్,కాసుల నరేష్,జిల్లా సహాయ కార్యదర్శి తిగుళ్ల శ్రీనివాస్,జిల్లా కమిటీ సభ్యులు భావని శంకర్, నాయకులు వరుణ్,వంశీ, పవన్, కళ్యాణ్,విశాల్,విక్రమ్, శ్రీమాన్,సతీష్,వెంకటేష్ , పాల్గొన్నారు...








# ఎదురెదురుగా రెండు స్కూటీలు ఢీ.. ఇద్దరికి గాయాలు

**గుండాల క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా:** గుండాల మండల పరిధిలోని సుద్దాల గ్రామ శివారులో శుక్రవారం సబ్‌స్టేషన్ వద్ద ఎదురెదురుగా రెండు స్కూటీలు ఢీకొన్న ఘటనలో ఇద్దరు యువకులు గాయపడ్డారు సుద్దాల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ తమ్ముడు గూడ వెంకటేష్ స్కూటీపై సుద్దాల నుండి అనంతారం వైపు గుండాల మండలానికి చెందిన మహమ్మద్ అల్తాఫ్ అనంతరం నుండి సుద్దాలకు వైపు వెళుతున్నారు ఈ క్రమంలో గ్రామ సమీపంలో స్కూటీలు ఎదురెదురుగా ఢీకొన్నాయి ప్రమాదంలో ఇద్దరికీ తీవ్రంగా గాయాలు అయ్యాయి విషయం తెలుసుకున్న గుండాల ఎస్సై జి సైదులు క్షేత్రగాతులను 108 అంబులెన్స్ లో ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# మృతిని కుటుంబానికి ఆర్థిక సహాయం పూర్వ విద్యార్థులు

**గుండాల క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా:** గుండాల మండలం సీతారాంపురం గ్రామంలో ఇటీవల అకాల మృతి చెందిన పెగ్గపురం శేఖర్ తండ్రి రాములు కుటుంబ సభ్యులకు ఆ గ్రామ జడ్.పి.హెచ్.ఎస్ 2000- 2001 బ్యాచ్ కు చెందిన మిత్రులు రూ.7000/- ఆర్థిక సహాయం అందించారు.. అతనికి ఒక కుమారుడు 7సంవత్సరాలు,ఒక కుమార్తె 5 సంవత్సరాల పిల్లలు ఉన్నారు... నిరుపేద కుటుంబానికి చెందిన శేఖర్ అకస్మాత్తుగా చనిపోవడంతో అతని పిల్లల భవిష్యత్తు ఆగమ్య గోచరంగా మారింది. పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని వారికి మంచి విద్యతోపాటు మంచి భవిష్యత్తును అందించాలని అతని పిల్లల పేర్ల పై కొంత అమౌంట్ డిపాజిట్ చేయాలని ముందుకు వచ్చారు.. ఈ కార్యక్రమంలో బొమ్మిరెడ్డి మల్లారెడ్డి, మల్లిపెద్ది మల్లారెడ్డి వల్లందాస్ ప్రభాకర్, జోగు శేఖర్, జోగు స్వామి, కేమిడి రవికుమార్, మచ్చ మహేందర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి చిటుకుల గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



# బాబుల్ రెడ్డి నగర్ అంగన్వాడి కేంద్రం లో అంగన్వాడి ఆధ్వర్యంలో విద్యా మేళా ఘనంగా నిర్వహణ






**పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాది డివిజన్ అధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఎస్. వెంకటేష్ కురుమ**

**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్)** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని శేరిలింగంపల్లి ప్రాజెక్ట్ మైలర్ దేవ్‌పల్లి సెక్టార్‌లోని బాబుల్ రెడ్డి నగర్ కమ్యూనిటీ హాల్‌లో ప్రథమ్ ఫౌండేషన్, హిమబిందు, అంగన్వాడి కేంద్రం-2 ఆధ్వర్యంలో పాఠశాల సంసిద్ధత మేళా శుక్రవారం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి మైలార్ దేవ్ పల్లి డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఎస్. వెంకటేష్ కురుమ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వెంకటేష్ కురుమ మాట్లాడుతూ... చిన్నారులకు విద్యారంభంలో మౌలిక నైపుణ్యాలను, అనుకూల వాతావరణాన్ని కల్పించడంలో ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని తెలిపారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా సృజనాత్మకత పెంపొందుతుందని, భవిష్యత్తులో వారు నైపుణ్యం గల విద్యార్థులుగా ఎదుగుతారని పేర్కొన్నారు. నవయువ యూత్ క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి మాట్లాడుతూ... చిన్నారుల్లో విద్యపై ఆసక్తిని రేకెత్తించే విధంగా ఈ మేళాలు ఉపయోగపడతాయని తెలిపారు. చిన్న వయస్సులోనే విద్యాబోధన ప్రారంభమైతే భవిష్యత్తులో వారు మెరుగైన స్థాయికి చేరుతారని చెప్పారు. ఈ సందర్భంగా సీడీపీఓ కవిత మాట్లాడుతూ... ఈ కార్యక్రమం ద్వారా చిన్నారుల శారీరక, మానసిక, సామాజిక మరియు భావనాత్మక అభివృద్ధికి అవసరమైన నైపుణ్యాలను ప్రోత్సహించడం ముఖ్య ఉద్దేశమని వివరించారు. పిల్లలు ఆటల ద్వారా నేర్చుకుంటారన్న సూత్రంతో కథల వినిపింపు, బొమ్మల ప్రదర్శనలు, నాటికలు, కళా కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ఉపాధ్యక్షులు రమేష్ రెడ్డి, సూపర్వైజర్ పద్మజ, ఎస్. అశోక్, సునీల్, అంగన్వాడీ టీచర్లు లక్ష్మి, మాధవి, రత్న, గౌరీ, ప్రేమ దేవి, ఆశావర్కర్లు మంగ, మణెమ్మ, రేణుక తదితరులు పాల్గొన్నారు



## వట్టిపల్లిలో అక్రమ నిర్మాణంపై డిఎల్పిఓ విచారణ

**క్రైమ్ మిర్రర్(మర్రిగూడ):** మండలంలోని వట్టిపల్లి గ్రామంలో అక్రమంగా చేపట్టిన ఇంటి నిర్మాణంపై జిల్లా లెవెల్ ప్లానింగ్ ఆఫీసర్ (డిఎల్పిఓ) శంకర్ నాయక్ విచారణ ప్రారంభించారు.. గ్రామానికి చెందిన మల్లిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మానవ హక్కుల కమిషన్ లో ఇచ్చిన పిర్యాదు మేరకు, శుక్రవారం (డిఎల్పిఓ) శంకర్ నాయక్ విచారణ ప్రారంభించారు. గ్రామానికి చెందిన శ్రీనివాస్ రెడ్డి మానవ హక్కుల కమిషన్ ను ఆశ్రయించడంతో, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అధికారులు స్పందించారు.. గత కొంతకాలంగా తండ్రి కొడుకుల మధ్య జరుగుతున్న భూ వివాదం కారణంగా ఈ సమస్య తెరమీదికి వచ్చింది.. గ్రామపంచాయతీ మౌలిక సదుపాయాలు, ఇంటి ట్యాక్స్ వసూళ్లపై అనుమానాలు తలెత్తిన నేపథ్యంలో, శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి విచారణ కొనసాగింది. ఎంపీవో రవి కుమార్, గ్రామపంచాయతీ కార్యదర్శి వంశీకృష్ణ సమక్షంలో ఇరుపక్షాల వాదనలు ఆలకించారు డిఎల్పిఓ.. అక్రమ నిర్మాణానికి పంచాయతీ ఎలా అనుమతులు మంజూరు చేసిందో, పన్ను వసూలు ఎలా జరుపుతున్నారన్న దానిపై డిఎల్పిఓ నిశితంగా పరిశీలించారు.. ఇరుపక్షాల వాదనలు విన్న శంకర్ నాయక్ తుది నివేదిక, కమిషన్ కి సమర్పించనున్నామన్నారు.. తండ్రి కొడుకుల మధ్య వివాదం గ్రామంలో చర్చనీయాంశంగా మారింది.. సరి చేసుకొని కలిసిపోతే సమస్య తీరిపోతుందని అధికారులు సైతం అభిప్రాయం దుతున్నారు.. అందరూ ఇలా పంతానికి పోతే కుటుంబం అనే పదానికి అర్థం లేకుండా పోతుందంటున్నారు..

## అక్రమ మదర్సాను తొలగించాలంటూ బిజెపి నేతల ఫిర్యాదు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్)** బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సుల్తాన్ పూర్ గ్రామంలో అనుమతులు లేకుండా అక్రమంగా నిర్వహించబడుతున్న మదర్సా వల్ల స్థానిక హిందూ సమాజానికి ఎదురవుతున్న ఇబ్బందులపై బీజేపీ నాయకులు స్పందిస్తూ స్థానిక హిందువుల ఆందోళనను దృష్టిలో ఉంచుకుని ఈ అంశంపై బిజెపి కార్పొరేషన్ అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో సంబంధిత అధికారులకు వినతిపత్రాలు అందజేయబడ్డాయి. బాలాపూర్ మండల ఎమ్మార్వో, బడంగ్ పేట్ మున్సిపల్ కమిషనర్, బాలాపూర్ పోలీస్ స్టేషన్ సీఐలకు వినతిపత్రాల ద్వారా అక్రమంగా నిర్వహిస్తున్న మదర్సాను తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై అధికారుల స్పందన లేకపోతే ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కుంటి భాస్కర్, అగ్రిసెట్టి సైదులు, మంగపతి నాయక్, కొంతం మురళీధర్ రెడ్డి, తీగల సురేందర్ రెడ్డి, క్యార గారి అరవింద్, ప్రవీణ్ గౌడ్, శశిధర్ రెడ్డి, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.






## వచ్చేనెల 7, 8 తేదీలలో శ్రీశ్రీశ్రీ శీతల పరమేశ్వరి బొడ్రాయి మూడవ వార్షికోత్సవం

**క్రైమ్ మిర్రర్, వలిగొండ** వలిగొండ మండల కేంద్రంలో వచ్చేనెల 7, 8 తేదీలలో శ్రీశ్రీశ్రీ శీతల పరమేశ్వరి బొడ్రాయి పండగ మూడవ వార్షికోత్సవం నిర్వహించనున్నట్లు వలిగొండ పురోహితులు నందిభట్ల లక్ష్మీనారాయణ శాస్త్రి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం ఆవరణలో గ్రామ పుర ప్రముఖులతో వివిధ కుల వృత్తుల వారితో పండగ నిర్వహణ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశ అనంతరం బొడ్రాయి పండుగను వచ్చేనెల 7వ, 8వ తేదీలలో నిర్వహించాలని తీర్మానించడం జరిగింది. 7వ తేదీన శనివారం గణపతి పూజ, పుణ్యావచనం ఉదయం 10 గంటల నుండి 4 గంటల వరకు బొడ్రాయికి పాలు, పెరుగు, నీళ్ల పోసే కార్యక్రమం ఉంటుందని, 8వ తేదీన ఆదివారం రోజున ఉదయం 10 గంటల నుండి గ్రామ బోనాలు తీయడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

## లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్లోని 8 9 27వ డివిజన్లో అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వార్డు ఇన్చార్జి లు, మాజీ సర్పంచ్ హనుమంత్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కందాడి శ్రీరామ్ రెడ్డి, మహేశ్వరం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వల్లపు సుభాన్ యాదవ్, పుటగల్ల జగన్, మాజీ వార్డు సభ్యులు శ్రీధర్ రెడ్డి, బంగారి అశోక్, యాత మహేందర్ యాదవ్, మరాఠి నర్సింగ్, గడ్డం జనార్దన్, బంగారి శేఖర్, మల్లెపూల నాగరాజ్, గౌతమ్, సంపత్, కాంగ్రెస్ పార్టీ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండగా ఇందిరమ్మ ఇండ్ల పథకం : బోయపల్లి రాఘవేందర్ రెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్)** నిరుపేదలకు అండగా ఇందిరమ్మ ఇండ్ల పథకంతో నాడు వైయస్సార్, నేడు రేవంతన్న పేదల సొంతింటి కలలను నిజం చేస్తున్నారని తెలిపిన బోయపల్లి రాఘవేందర్ రెడ్డి. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 5వ, 26వ డివిజన్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ఎంపికైన లబ్ధిదారులకు సంబంధిత మంజూరు పత్రాలు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి లబ్ధిదారులు జయలక్ష్మి, పద్మ, నరసింహ, షేక్ సఫియా లకు అందజేశారు. నిరుపేదలకు అండగా ఇందిరమ్మ ఇండ్ల పథకం ఉంటుందని ఆర్థిక స్థోమత లేక నిరుపేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీ ల అమలులో భాగంగా ఈ పథకాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టి రాష్ట్రంలో ఇండ్లు లేని నిరుపేదల అందరికీ ఈ పథకం ప్రజా ప్రభుత్వంలో నమోదు చేసుకున్న అర్హులందరికీ దశలవారీగా వారి సొంతింటి కలను నెరవేర్చుతుందని బోయపల్లి రాఘవేందర్ రెడ్డి తెలిపారు.

# కర్ణాటకలో సైబర్ నేరస్థుడిని అరెస్టు చేసిన ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు



**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** మనీ లాండరింగ్ కేసులో అరెస్టు చేస్తామని ఖమ్మంకి చెందిన రిటైర్డ్ ఉద్యోగిని బెదిరించి డిజిటల్ అరెస్టు చేసి సుమారు 1.12 కోట్ల రూపాయలు దోచుకున్న కేసులో వ్యక్తిని ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు కర్ణాటకలోని హుబ్లీలో అరెస్టు చేసినట్లు సిపి సునీల్ దత్ తెలిపారు. కేసు వివరాలలోకి వెళితే ఖమ్మం అర్బన్ మండలంలోని టీచర్స్ కాలనికి చెందిన రిటైర్డ్ ఉద్యోగి అయిన నాగుల బ్రహ్మం కి ఫోన్ లో మనీ లాండరింగ్ పాల్పడారని ముంబాయి పోలీసులమని అరెస్టు చేస్తామని బెదిరించి అక్టోబర్- 2024 లో ఫలు ధఫాలుగా సుమారు 1.12 కోట్ల రూపాయలు దోచుకున్న కేసులో రూ. 32 లక్షలు అకౌంటికి వెళ్ళిన మహ్మద్ జాఫర్ బెల్గాం, వయస్సు 40 సం? రాల వ్యక్తిని కర్ణాటకలోని హుబ్లీలో అరెస్టు చేసినట్లు నిందుతున్ని సైబర్ క్రైమ్ కోర్టులో హాజరుపరిచి రిమాండ్ కి తరలించారు అని తెలిపారు. ఈ కేసు విచారణలో ముఖ్య పాత్ర వహించి, కర్ణాటకలోని హుబ్లీలో నిందుతున్ని అరెస్టు చేసి, ఖమ్మంకి ట్రాన్సిట్ వారెంట్ ద్వారా తీసుకువచ్చిన సైబర్ క్రైమ్ డిఎస్పీ ఆర్ వి ఫణిందర్ ఎస్సై రంజిత్ కుమార్ ని సహకరించిన ఎస్సై విజయకుమార్ మరియు సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బందిని ఖమ్మం సిపి అభినందించారు.

## బడే సాహెబ్ కుమారుడి వివాహం కు హాజరైన మంత్రులు తుమ్మల, పొంగులేటి

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** ఖమ్మం జిల్లా చింతకాని మండలం కోదుమూరు గలో జ్యోతి కళ్యాణ మండపంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దూదేకుల సంఘం జిల్లా అధ్యక్షులు షేక్ బడే సాహెబ్ కుమారుని వివాహంలో పాల్గొని వధూవరులకు ఆశీర్వాదం శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ దూదేకుల సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ పుల్లా సాహెబ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ మీరా గోపాలపురం రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ అన్వర్ పాషా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మహమ్మద్ అబ్దుల్ కలాం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ సలీం కొనిజర్ల జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మీరా సాహెబ్ కైకొండాయిగూడెం, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ మౌలాలి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ సుభాని బాబు జిల్లా సహాయ కార్యాదర్శి షేక్ సిద్ధిక్ జిల్లా సీనియర్ నాయకులు షేక్ ఇమామ్ భాయ్ జిల్లా నాయకులు అన్వర్ పాషా తదితరులు పాల్గొన్నారు.



# శిక్షణా శిబిరాన్ని సందర్శించిన ప్రిన్సిపాల్ సెక్రటరీ యోగితా రానా ఐఏఎస్





**గండి పేట్ : ( క్రైమ్ మిర్రర్):** అత్తాపూర్ ఎడిఫై స్కూల్" ట్రైనింగ్ సెంటర్‌లో జరుగుతున్న ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రిన్సిపాల్ సెక్రటరీ యోగితా రానా ఐఏఎస్ శుక్రవారం సందర్శించారు. ఆమెతో పాటు సీక్రెట్ డైరెక్టర్ రమేష్, డీఈఓ సూసిందర్ రావు, కోర్సు డైరెక్టర్ రాజేంద్రనగర్ మండల్ విద్యాధికారి శంకర్ రాథోడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేడం యోగితా రానా ఉపాధ్యాయులకు పలు ముఖ్య అంశాలను వివరించారు. రాష్ట్రం ఎన్ఏఎస్ (నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే)లో 36వ స్థానంలో ఉందని, ఇది పునర్విమర్శకు ఆవశ్యకతను సూచిస్తోందన్నారు. ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రుల నమ్మకం పెంచాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనని చెప్పారు. విద్యార్థుల నమోదులో తేడాలు కనిపిస్తున్న నేపథ్యంలో ఉపాధ్యాయులు వ్యక్తిగత శ్రద్ధ తీసుకొని, నాణ్యమైన బోధనను అందించాలని ఆమె అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న ఉత్తమమైన ఉపాధ్యాయులు, వారి అర్హతలు గ్రామస్థులకు తెలియజేయాలని సూచించారు. ఖాన్ అకాడమీతో ఒప్పందం ద్వారా డిజిటల్ బోధనకు ఏర్పాట్లు జరుగుతున్నాయని వివరించారు. శిక్షణ ముగిసిన తర్వాత గ్రామస్థులకు దీని ప్రాముఖ్యతను తెలియజేయాలని, విద్యార్థుల చేరిక పెరిగేలా చూడాలని కోరారు. శిక్షణలో ఉపాధ్యాయుల స్పందనపై ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు.

# మర్రిగూడలో విస్తృత వాహన తనిఖీలు..

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** మర్రిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సై కృష్ణారెడ్డి, వాహన తనిఖీలు నిర్వహించారు.. శుక్రవారం సాయంత్రం సమయంలో డ్రంక్ అండ్ డ్రైవ్, వాహన ధ్రువ పత్రాల పరిశీలన చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మద్యం తాగి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.. తాగి వాహనాలు నడపడం వల్ల తమ ప్రాణాలకు ప్రమాదమే కాకుండా, వారి కుటుంబ సభ్యులకు కూడా శోకాన్ని మిగిల్చిన వారవుతారన్నారు.. మైనర్ లకు వాహనాలు ఇవ్వడం వల్ల, తదుపరి చర్యలకు వాహన యజమానులే బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు.. జిల్లా ఉన్నత అధికారుల సూచనల ప్రకారం, ప్రమాదాల నివారణకు కృషి చేస్తున్నామన్నారు... ఈ తనిఖీలో సిబ్బంది సైదులు, యాదయ్య, సందీప్ ఉన్నారు..




## నేలకొండపల్లి పోలీస్ స్టేషన్ ను సందర్శించిన అడిషనల్ డీసీపీ లా%డ%ఆర్డర్

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి) :** నేలకొండపల్లి పోలీస్ స్టేషన్ ను అడిషనల్ డీసీపీ లా%డ%ఆర్డర్ ప్రసాదరావు సందర్శించారు. శుక్రవారం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న ఆయన స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరు, సెక్టార్ అధికారుల విచారణ నివేదికలు, విచారణలో వున్న కేసులు, చార్జిషీట్, 5%ం% అమలు, %ఎ=మీా%, సీసిటివి, జనరల్ డైరీ రికార్డులను పరిసరాలను పరిశీలించారు. పిటిషన్ విచారణలకు సంబంధించి సిబ్బందితో మాట్లాడారు. .స్టేషన్ హౌస్ మేనేజ్‌మెంట్, పోలీస్ స్టేషన్ సెక్టార్ ఆఫీసర్ల భాధ్యతలు, పోలీస్ స్టేషన్ అవరణలో వున్న కేసులకు సంబంధించిన వాహనాలు పరిశీలించారు. పెట్రో కార్, బీట్ డ్యూటీ సిబ్బంది ఏవిధమైన విధులు నిర్వహిస్తున్నారు? పాత నేరస్థుల నివాసాలను కదలికలను ఏవిధంగా గుర్తిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా సరిహద్దుల నుండి అక్రమ రవాణా ను నియంత్రించేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ.. వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని అన్నారు.




## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేసిన: కాంగ్రెస్ మండల నాయకులు

**క్రైమ్ మిర్రర్, నాంపల్లి** మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో నాంపల్లి మండలంలో మండల పార్టీ అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య ఆధ్వర్యంలో మండలంలో ఉన్నటువంటి లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహా నిధి చెక్కులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గజ్జల శివారెడ్డి నాంపల్లి పట్టణ అధ్యక్షులు వెంకటయ్య గౌడ్, బట్టు జగన్ యాదవ్, మాజీ సర్పంచ్ చందు యాదవ్, మాల్ మార్కెట్ డైరెక్టర్ పూల యాదగిరి, చిలుకూరు బిక్షం, కోరే కిషన్, జంపాల సైదులు, సంగం గణేష్, పంగ కొండయ్య, గాదేపాక నాగరాజు, చత్రపతి, కోరే శివ, జాల ముత్తయ్య, బిరుదోజు స్వామి, మహిళా నాయకురాలు బిరుధోజు ఉషారాణి, తది తర కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## కాంగ్రెస్ పార్టీ హామీతో పేదల ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్)** మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 20వ, 31వ డివిజన్లకు సంబంధించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇళ్ల నిర్మాణం కోసం చేపట్టిన ఆర్థిక సహాయంలో భాగంగా ఇళ్లు మంజూరు పత్రాలు అందజేసిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి. ఈ సందర్భంగా పారిజాత నరసింహారెడ్డి మాట్లాడుతూ పేదలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు ఐదు లక్షల రూపాయలు విడుదల చేయడం జరుగుతుందని ముందుగా లక్ష రూపాయల విడుదల చేసి దఫాలుగా మిగతా మొత్తం నేరుగా లబ్ధిదారునికి అందజేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, నాయకులు శ్యామ్ సుందర్ రెడ్డి, నారాయణ గౌడ్, చంద్రపాల్ రెడ్డి, పెద్దబావి బాబు, నయనా చారి, సోమేష్ నాయక్, వార్డు ఆఫీసర్ శ్రీకాంత్, వికాస్ కాలని వాసులు తదితరులు పాల్గొన్నారు.

## బైక్‌ను ఢీకొన్న లారీ.. వ్యక్తి దుర్మరణం



**చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్:** బైక్‌ను లారీ ఢీకొట్టిన ఘటనలో ఓవ్యక్తి దుర్మరణం చెందాడు. ఈ ఘటన చౌటుప్పల్ మండల కేంద్రంలోని వలిగొండ రోడ్డులో జరిగింది. సిఐ మన్మథ కుమార్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం, అల్లాపురం గ్రామానికి చెందిన గూడూరు బుచ్చిరెడ్డి(59), శుక్రవారం గ్రామంలోని బంధువుల వివాహానికి గ్రామానికి చెందిన ఫక్కీరు అల్వాల్ రెడ్డి(62), తో కలిసి బైక్ పై అల్లాపురం నుంచి వలిగొండ రోడ్డులో ఉన్న ఎస్ఎంఆర్ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ కి వెళుతుండగా ఈ క్రమంలో మార్గ మధ్యలో వలిగొండ రోడ్డులో గల భారత్ పెట్రోల్ పంపు సమీపంలో సుమారు మధ్యాహ్నం 12 గంటల సమయంలో చౌటుప్పల్ నుండి వలిగొండ వైపు వారి వెనుక నుండి వెళుతున్న లారీ (ట్యాంకర్) నెంబర్ ఏపీ 07 టియు 6129 గల డ్రైవర్ అజాగ్రత్తగా అతివేగంతో వెళ్తున్న లారీ బైక్ ను వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ఘటనలో బుచ్చిరెడ్డి లారీ టైర్ ల కిందికి వెళ్లడంతో తీవ్రగాయాలపాలై అక్కడికక్కడే మృతిచెందాడు. అదే సమయంలో బైక్ నడుపుతున్నటువంటి అల్వాల్ రెడ్డి కి కుడి చేతికి, వీపుకు తీవ్ర రక్త గాయాలయ్యాయి. మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ మన్మథ కుమార్ తెలిపారు.

## తెలంగాణ రాష్ట్రంలో జనసేన పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి



**కూకట్ పల్లి, మే 23 (క్రైమ్ మిర్రర్) :** జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర క్రియాశీలక సభ్యత్వ ఐడి కార్డులను శుక్రవారం కూకట్ పల్లి నియోజకవర్గంలో నియోజకవర్గ ఇన్చార్జి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర జనసేన పార్టీ ఇంచార్జ్ శంకర్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై సభ్యులకు క్రియాశీలక సభ్యత్వ నమోదు ఐడి కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు మెంబర్ మహేందర్ రెడ్డి సైతం పాల్గొనడంతో ఆయన శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ అందించిన సందేశాన్ని పార్టీ నేతలకు కార్యకర్తలకు వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాబోయే రోజుల్లో జనసేన పార్టీ జెండా ఎగరవేయడం లక్ష్యంగా ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు. ప్రజా సమస్యలను లేవనెత్తుతూ ప్రజల కొరకు పాటుపడాలని ప్రతి ఒక్కరికి ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల ఇన్చార్జులు, గ్రేటర్ హైదరాబాద్ నాయకులు, కోఆర్డినేటర్లు, డివిజన్ ప్రెసిడెంట్లు, జనసేన పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ ఏ ఎల్ పరిశ్రమలో పదవీవిరమణ చేసిన కార్మికుడు ప్రసాద్ బాబు

**బాలానగర్, మే 23 (క్రైమ్ మిర్రర్) :** బాలానగర్ పారిశ్రామిక వాడలోని హిందూస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ పరిశ్రమలో (హెచ్.ఏ.ఎల్) లో కార్మికుడు సింగూరి ప్రసాద్ బాబు పదవి విరమణ కార్యక్రమం ఈ నెల పదవీ విరమణ చేయనున్న హెచ్.ఏ.ఎల్ లో పనిచేస్తున్న కార్మికుడు సింగూరి ప్రసాద్ బాబు పదవి విరమణ చేశారు. ఈ నేపథ్యంలో హెచ్.ఏ.ఎల్ చీఫ్ మేనేజర్ రమేష్ బాబు, సీనియర్ మేనేజర్ రాజాప్రశాంత్ లు పాల్గొని ఆయన చేసిన సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమం హెచ్.ఏ.ఎల్ కమ్యూనిటీ హాల్ లో పదవి విరమణ మహోత్సవ కార్యక్రమానికి టూల్ రూమ్ డిపార్ట్ మెంట్ కార్మికులు శాలువాతో సత్కరించి పూలమాలతో శుభాకాంక్షలు తెలిపారు. గత 43 సంవత్సరాలుగా హెచ్.ఏ.ఎల్ పరిశ్రమలో కార్మికుడిగా పనిచేశారు. భారత దేశానికి సేవలందిస్తున్న త్రివిధ దళాలకు ఎయిర్ క్రాఫ్ట్ అందిస్తున్న హెచ్.ఏ.ఎల్ పరిశ్రమలలో కార్మికుడు పనిచేసినందుకు దేశానికి సేవ చేసే అవకాశం దొరికినందుకు గర్వపడుతున్నానని తెలిపారు.





ఈ కార్యక్రమంలో హెచ్.ఏ.ఎల్ చీఫ్ మేనేజర్ రమేష్ బాబు, సీనియర్ మేనేజర్ రాజాప్రశాంత్, హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కర్క నాగరాజు, క్రాంతికుమార్, నవీన్, ముజీబ్, సత్యనారాయణ, చలం, సుదర్శన్, శ్రీకాంత్, శివ, రవిసుందర్, రాజ్ కుమార్ గౌడ్, లక్ష్మణ్ రాజు, సతీష్, విద్యాసాగర్, బాలచందర్, ఉన్నతధికారులు, యూనియన్ నాయకులు, అసోసియేషన్ సభ్యులు, మహిళా కార్మికులు, ప్రసాద్ బాబు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాందేవ రావ్ ఆసుపత్రి సీఈవో యోబు జన్మదిన వేడుకలు

**కూకట్ పల్లి, మే 23 (క్రైమ్ మిర్రర్) :** రాందేవ రావ్ ఆసుపత్రి సీఈవో యోబు జన్మదిన వేడుకలు గురువారం ఆసుపత్రి సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూకట్ పల్లి సీనియర్ జర్నలిస్ట్ ఉద్యమకారుడు విద్యా వెంకట్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం, తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ, రామారావు, సముద్రాల కిరణ్, రాకేష్, స్థానిక రాజకీయ నాయకులు మేకల మైఖేల్ తదితరులు కలిసి శాలువతో సత్కరించి పూల మొక్కను అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ యోబు మాట్లాడుతూ నాకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.







## బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ రవీందర్ రెడ్డి

**బాలానగర్, మే 23 (క్రైమ్ మిర్రర్) :** బాలానగర్ ఏసీపీగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన పి.నరేష్ రెడ్డిని శుక్రవారం బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రవీందర్ రెడ్డితో పాటు బీఆర్ఎస్ బాలానగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఖాజా, సీనియర్ నాయకులు మందడి సుధాకర్ రెడ్డి, పంజా రాంచందర్ ముదిరాజ్, మహమ్మద్ బాబా, ఎలిజాల యాదగిరి, సింగజోగి రామేశ్వర్, మహేందర్ రెడ్డి తదితరులు ఏసీపీ నరేష్ రెడ్డిని కలిసిన వారికి శుభాకాంక్షలు తెలిపారు.

# విచ్చలవిడిగా కల్తీ

**జగిత్యాల, (క్రైమ్ మిర్రర్):** ప్రస్తుతం ప్రజలు ఎక్కువ శాతం చిరుతిండ్లకు అలవాటు పడ్డారు. ఇదే అక్రమ వ్యాపారులకు కాసుల వర్షం కురిపిస్తోంది. నాణ్యత లేని, కల్తీ పదార్థాలను వినియోగిస్తున్నారు. జిల్లాలో రోజురోజుకు కల్తీ పదార్థాల తయారీ ఇష్టారాజ్యంగా సాగుతుందన్న విమర్శలు అధికమవుతున్నాయి. ప్రజారోగ్యాన్ని దెబ్బతీసే విధంగా పలు ప్రాంతాల్లో ఆహార కల్తీ యథేచ్ఛగా సాగుతోంది. జిల్లాలోని పలు హోటళ్లతో పాటు బేకరీలు, రెస్టారెంట్లు, బార్లు, ఐస్ పార్లర్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, ఫుడ్ కోర్టులు, మెస్‌లు, వసతి గృహాలు ఇలా అన్నింటా ఇదే దుస్థితి నెలకొంటుంది. కొన్ని రోజులుగా అధికారుల తనిఖీల్లో కల్తీ, శుభ్రత, నాణ్యతలేనితనం బట్టబయలు అవుతున్నాయి. భారీ జరిమానాలు, మూసివేతలు, తగిన శిక్షలు పకడ్బందీగా అమలు కాకపోవడం ఇందుకు ఓ కారణంగా తెలుస్తోంది. జిల్లాలోని పలు హోటళ్లలో లభించే ఆహార పదార్థాల్లో కల్తీకేదీ కాదు అనర్హం అన్న చందంగా మారింది.ఐజిల్లాలో వివిధ ప్రాంతాల్లో ఉన్న హోటళ్లు, రెస్టారెంట్లు, బిర్యానీ సెంటర్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, ఫుడ్ కోర్టులు, టిఫిన్ సెంటర్ల నిర్వాహకులది ఇష్టారాజ్యంగా మారింది. వివిధ వ్యాపారాలు ఏర్పాటు చేయాలంటే ఫుడ్ సేఫ్టీ ఆథారిటీ ఆఫ్ ఇండియా లైసెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలి. లైసెన్స్ లేకపోతే తనిఖీల్లో దొరికినప్పుడు సెక్షన్ 63 ప్రకారం ఫుడ్ సేఫ్టీ కమిషన్ ద్వారా క్రిమినల్ కేసులు నమోదు చేస్తారు. నేరం రుజువైతే ఆరు నెలల జైలు శిక్షతో పాటు ఐదు లక్షల రూపాయల జరిమానా విధించే అవకాశాలున్నాయి. ఆహర పదార్థాల్లో పకృతి సిద్ధమైన రంగులే వాడాలి. ఆహార పదార్థాల్లో టేస్టింగ్ సాల్ట్ వాడకూడదు. రోజువారీ వాడే ఉప్పునే వాడాలి. కానీ ఈ నిబంధనలను బిర్యానీ సెంటర్ల వారు పాటించడం లేదనే విమర్శలు ఉన్నాయి. నిబంధనల ప్రకారం అన్ని రకాల హోటళ్లలో లోపలి భాగం, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి. డ్రైనేజి వసతి బాగుండాలి. వంట వండే వ్యక్తి వడ్డించే వ్యక్తులకు సంబంధిత హోటల్ యజమాని డాక్టర్ సర్టిఫికెట్ తప్పనిసరిగా తీసుకోవాలి. ఇవి చాలా చోట్ల అమలు కావడం లేదు. పెద్ద హోటళ్లు, కొన్ని రెస్టారెంట్లు మినహా మిగితా వాటిల్లో పరిశుభ్రత పాటించడం లేదు. భోజనం, టిఫిన్ల తయారీకి నాసిరకం సరకులు, కూరగాయలు వాడుతున్నారు. మిగిలిన ఆహార పదార్థాలను ఫ్రిజ్‌లో ఉంచి మరుసటి రోజు విక్రయిస్తున్నారు. మాంసం సైతం ఇదే విధంగా ఫ్రిజ్‌లో ఉంచి వండుతున్నారన్న ఆరోపణలున్నాయి. ఈ విషయం మున్సిపల్ అధికారులు, ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు పలుమార్లు నిర్వహించిన దాడుల్లో బహిర్గతమైంది. అధిక శాతం రోడ్డుసైడ్ వ్యాపారాలు మురుగు కాలువలు, చెత్త కుప్పల పక్కన నిర్వహిస్తున్నా అడిగే నాథుడు కరువయ్యారు. ల్లాలో చిన్నా పెద్ద హోటళ్లు, రెస్టారెంట్లు, దాబాలు, చాట్‌లు, నూడుల్స్ షాపులు అన్ని కలుపుకుని రెండు వేలకు పైగా ఉన్నాయి. ఒక్క జగిత్యాల పట్టణంలోని చిన్నా పెద్ద కలుపుకొని సుమారు 150 దాకా ఉన్నాయి. వీటి ద్వారా ప్రతీ సంవత్సరం కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతోంది. ఈవ్యాపార సంస్థల ద్వారా అధికారులు ఏడాదికి పది శాంపిల్స్ సేకరించాలి. అయితే నెలలో కేవలం 30 నుంచి 40 శాంపిల్స్ తీసి చేతులు దులుపుకుంటున్నారు. ఒకవేళ తీసినప్పటికీ ల్యాబ్‌కు వెళ్లేలోగా ఆహారం కుళ్లి పోతుంది. ఫలితంగా ల్యాబోరేటరి పరీక్షల్లో కల్తీ గురించి సరైన నివేదికలు రావడం లేదన్న విమర్శలు ఉన్నాయి. జిల్లాలో ప్రస్తుతం నడుస్తున్న చిన్న మధ్యతరగతి హోటళ్లలో 20 శాతానికి మించి అనుమతులు లేవన్నది బహిరంగ రహస్యంగా మారింది. కాగా ప్రతీ నెల ఫుడ్ సేఫ్టీ ఆన్ వీల్ వాహనం ద్వారా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఆయా హోటల్లు, దుకాణాల్లో సేకరించిన శాంపిళ్లను ఫుడ్ సేఫ్టీ వాహనంలో ఉన్న పరికరాల ద్వారా పరీక్షించి చర్యలు తీసుకోవడానికి అధికారులు ప్రయత్నిస్తున్నారు.



# మహాత్మ బసవేశ్వరుడు గొప్ప సంఘసంస్కర్త

**సంగారెడ్డి , క్రైమ్ మిర్రర్:** మహాత్మ బసవేశ్వరుడు గొప్ప సంఘసంస్కర్త అని,బసవేశ్వరుడు చూపిన మార్గంలో తెలంగాణ ప్రభుత్వం అడుగులు వేస్తూ ముందుకు సాగుతుందని, బసవేశ్వరుడు సమాజంలో అణచివేతకు గురైన వారికి న్యాయం జరగాలని అందుకు వేదికగా అనుభవ మంటపాలు స్థాపించారని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. బుధవారం జహీరాబాద్ ప్రాంతంలోని హుగ్గేల్లి చౌరస్తాలో నెలకొల్పిన మహాత్మ బసవేశ్వర విగ్రహాన్ని ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి, మంత్రులు దామోదర్ రాజనర్సింహ, కొండా సురేఖలతో, జహీరాబాద్ ఎంపీ సురేష్ షట్కర్లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ మహాత్మ బసవేశ్వర చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ పయనించాలన్నారు . ఆయన స్త్రీ జనోదరణ గురించి ఎంతో పాటు పడ్డారని , బసవేశ్వరుడు వర్ణాంత వర్ణాంతర విహారము ప్రోత్సహించారని ముఖ్యమంత్రి అన్నారు . ఆయన చూపిన మార్గంలో తెలంగాణ ప్రభుత్వం కూడా అడుగులు వేస్తుందని పేర్కొన్నారు. ఇందిరమ్మ కు అండగా ఉన్న ప్రజలు మెదక్ జిల్లా ప్రజలు. మెదక్ జిల్లా అభివృద్ధి కి మా ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. సంగారెడ్డి జిల్లా ప్రాధాన్యతకు తమ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలును చేపట్టిందని చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన వీరశైవ లింగాయత్ లింగ బలిజ నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నాసిరకంగా మార్కెట్లో బ్రిడ్జి నిర్మాణం చేస్తున్న కాంట్రాక్టర్

**అలంపూర్ క్రైమ్ మిర్రర్:** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మున్సిపాలిటీ కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న సమీకృత వెజ్ నాన్ వెజ్ మార్కెట్ యార్డ్ నందు ప్రజల రాకపోకలకై లెఫ్ట్ రైట్ చిన్నపాటి బ్రిడ్జి నిర్మిస్తూ స్లోప్ చేస్తున్నారు.గత రెండు రోజుల క్రితం ఏఈ రాజశేఖర్ సస్పెండ్ కావడంతో అధికారులు కాంట్రాక్టర్ కుమ్మకై ఆడిందే ఆట పాడిందే పాటగా మున్సిపల్ అధికారులు లేకుండానే పనులు చేస్తూ ఒక బస్తా సిమెంటుకు 12 గంపలు ఇసుక 75% కంకరతో కూడిన డస్టును 14 గంపలు వేసి గ్రైండ్ చేస్తు జెసిబితో తీసుకువెళ్లి నిర్మాణం చేస్తున్నారు.ఈ విషయమై పలుమార్లు మున్సిపల్ కమిషనర్ కు విలేకరులు ఫోన్ చేయగా స్పందన రాలేదు. కొద్దిసేపటికి ఏమైందే ఏమో కానీ వర్క్ జరుగుతున్న చోటికి వచ్చి కారు నుంచే బూతు మాటలు చూస్తూ మీపని మీరు కానివ్వండి అన్నట్టు వెళ్లిపోయాడు.

# జాతీయ రహదారి పనులను పట్టణంలో వేగవంతం చేయాలి

- **కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల అసంపూర్తిగా డ్రైనేజీలు**
- **ప్రధాన రహదారి దుకాణాల్లోకి వర్షం తీరు**
- **కాలువలను శుభ్రం చేసి నీరు బయటికి వెళ్లేలా క్లియర్ చేయాలి**
- **అధికారులకు పట్టణ ప్రజలు సహకరించాలి**
- **పనులలో నిర్లక్ష్యం వహిస్తే కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకుంటాం**
- **రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**



**హుస్నాబాద్, క్రైమ్ మిర్రర్:** హుస్నాబాద్ పట్టణంలో గురువారం రాత్రి కురిసిన వర్షానికి ఇళ్లలోకి, షాపులలోకి నీళ్ళు వచ్చిన ప్రాంతాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ శుక్రవారం ఉదయం పరిశీలించారు. ద్విచక్ర వాహనంపై తిరుగుతూ పట్టణంలో పలు ప్రాంతాలను స్థానిక నాయకులు, అధికారులతో కలిసి పర్యవేక్షించారు. పట్టణంలోని సమస్యాత్మక ప్రాంతాలు మల్లెచెట్టు చౌరస్తా, అనభేరీ చౌరస్తా, అంబేద్కర్ చౌరస్తా, సిద్దిపేట రోడ్డు, పోతారం రోడ్డు వద్ద నాళాలను కల్వర్టు లను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ జాతీయ రహదారి విస్తరణలో భాగంగా పెండింగ్ డ్రైనేజీ పనులు ఆలస్యం వల్లే రాత్రి కురిసిన వర్షానికి ఇళ్లు, షాపులోకి నీళ్లు చేరయన్నారు.పాత డ్రైనేజీ నాళాలు మూసుకుపోవడం జాతీయ రహదారి పనుల్లో డ్రైనేజీ నిర్మాణాలు పూర్తి కాకపోవడంతో ఇబ్బందులు తలెత్తాయని డ్రైనేజీ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జాతీయ రహదారి అధికారులను, మున్సిపల్ అధికారులను ఆదేశించారు.పట్టణంలో వర్షం కురిసినప్పుడు ఇబ్బందులు రాకుండా ఉండడానికి తక్షణం తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. వర్షాకాలం సమీపిస్తుండటంతో పనులు వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఎల్కతుర్తి నుండి సిద్దిపేట జాతీయ రహదారి పనుల్లో పట్టణంలో పనులు వేగవంతం చేయాలి స్థానికులు సహకరించాలన్నారు. పట్టణంలో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల డ్రైనేజీ కనెక్టివిటీ పూర్తి కాకపోవడంతో హుస్నాబాద్ లో వర్ష ప్రభావంతో ఇళ్లలోకి షాపులలోకి నీళ్ళు పోయాయన్నారు. సాయంత్రం లోపు అన్ని కాలువలు నుండి నీళ్ళు పోయేలా క్లియర్ చేస్తున్నాం అన్నారు. ఇబ్బందులు ఉన్న భూముల యజమానులతో మాట్లాడుతున్నాం అన్నారు. పట్టణంలో ఇళ్లలోకి దుకాణాల్లోకి నీళ్ళు పోకుండా చర్యలు తీసుకుంటున్నాం, స్థానికులు సహకరించాలన్నారు. ప్రతి కల్వర్టు దగ్గర మున్సిపల్ సిబ్బందిని పెట్టి వర్షం పడినప్పుడు నీళ్ళు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. బస్వాపూర్ లో పనులు వేగవంతం చేయాలన్నారు. పందిల్ల బ్రిడ్జి, హుస్నాబాద్ నుండి పోతారం పనులు వేగవంతం చేయాలని ప్రతి రోజు నేను స్వయంగా పర్యవేక్షిస్తున్న అన్నారు. జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ ఆర్డీవో అధికారులను పనులు కోఆర్డినేట్ చేసుకోవాలని కోరారు. పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే కంటాక్టర్ పై చర్యలు తీసుకుంటాం అన్నారు. లోతట్టు లో ఉన్న ఫ్లాట్ ఓనర్ లు మొరం పోసుకోవాలి నీళ్ళు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. గ్రామ పంచాయతీల్లో స్ట్రీట్ లైట్ లు వెలిగించుకోవాలన్నారు. తీర్మానం చేసి కనెక్షన్ అప్లై చేసుకొని సెంట్రల్ లైటింగ్ వెలిగించుకోవాలన్నారు. తక్షణ కర్తవ్యం పట్టణంలో నీళ్ళు ఎక్కడ నిల్వ ఉండకుండా కాలువలు క్లియర్ చేసుకునేలా చర్యలు తీసుకుంటున్నాం అని వెల్లడించారు.